17 JUN 2020 ENADU

## గ్రీన్‌జోన్ యానాంకు సీఎం అభినందనలు

**యానాం:** లాక్‌డౌన్ నేపథ్యంలో మార్చి 16 నుంచి యానాంలో అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఇప్పటికీ గ్రీన్ జోన్‌గా కొనసాగడానికి కృషి చేస్తున్న ప్రజలు, అధికారులు, పోలీసులకు సీఎం వి.నారాయణసామి అభినందనలు తెలిపినట్లు పరిపాలనాధికారి శివరాజ్‌మీనా చెప్పారు. ఆయన మంగళవారం సాయంత్రం విలేకరులతో మాట్లాడుతూ మరో మూడు నెలలపాటు ప్రజలు అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. యానాం ప్రాంతానికి చెందిన పసుపు కార్డుల లబ్ధిదారులు 3,300 మందికి 22 పాఠశాలల్లో ఉచిత బియ్యం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎవరి రక్షణ బాధ్యత వారిదే..

**యానాం :** కరోనా వైరస్ వ్యాప్తి పెరుగుతున్నందున, ఎవరి రక్షణ బాధ్యత వారే చూసుకోవాలని, జాగ్రత్తలు ఖచ్చితంగా పాటిస్తే హాని ఉండదని యానాం ఇన్‌ఛార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ, సీఐ గూటం శివగణేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం స్థానిక పాతబస్టాండులో ఆటో డ్రైవర్లకు కరోనా జాగ్రత్తలు గురించి వివరించారు.

### ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**యానాం:** స్థానిక అగ్రహారం ప్రాంతానికి చెందిన తెలుగోటి సోమరాజు(34) అనే వ్యక్తి ఇంట్లో ఎవరూలేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని మంగళవారం మధ్యాహ్నం ఆత్మహత్యకు పాల్పడడంతో కుటుంబ సభ్యులు మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకొచ్చారు. సోదరుడి కుమార్తె వివాహం మరో రెండు రోజుల్లో జరగాల్సి ఉన్న పరిస్థితిలో సోమరాజు ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ ఇంట విషాదం నెలకొంది. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. యానాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ANDHRA JYOTHI
17 JUN 2020

## యానాంలో భద్రత కట్టుదిట్టం

యానాం, జూన్ 16: కరోనా వైరస్ నేపథ్యంలో యానాంలో భద్రత మరింత కటుదిట్టం చేశామని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా అన్నారు. సీఎం వి.నారాయణసామి, ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. కాన్ఫరెన్స్‌లో చర్చించిన అంశాలను మీడియాకు వివరించారు. ముంబై, ఢిల్లీ, చెన్నై, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారిని క్వారంటైన్‌కు తరలిస్తున్నామన్నారు. ఆరుగురు డాక్టర్ల బృందం ప్రతీరోజు యానాంలో పర్యటించి ప్రజారోగ్యంపై దృష్టి పెట్టారన్నారు. ఆరోగ్యశాఖ సిబ్బంది, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ అంగన్‌వాడీలు గ్రామాల్లో పర్యటించి ప్రజల ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో వెంటిలేటర్‌తో పాటు బెడ్స్ అందుబాటులో ఉంచామన్నారు.

## పెళ్లింట విషాదం: వ్యక్తి ఆత్మహత్య

యానాం, జూన్ 16: రెండురోజుల్లో పెళ్లి జరగాల్సిన ఆ ఇంటిలో విషాదం చోటుచేసుకుంది. స్థానిక అగ్రహారంలో పెళ్లి కుమార్తె చిన్నాన్న చెలికోటి నాగరాజు(36) ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

17 JUN 2020

SAKSHI

# యానాంలో మరిన్ని ఆంక్షలు

యానాం: యానాం సరిహద్దు తూర్పుగోదావరి జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు అధికం అవుతున్న నేపథ్యంలో యానాంలో ప్రవేశానికి మరిన్ని ఆంక్షలు విధిస్తున్నట్లు ఆర్ ఏఓ శివరాజ్‌మీనా పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యానాం- జిల్లా సరిహద్దుల ద్వారా రాకపోకలు సాగించే వారికి ఇకపై పాస్‌లు ఇవ్వనున్నట్లు అదేవిధంగా అందరూ తప్పనిసరిగా మాస్కులు ధరించి రావాలని థర్మల్‌స్క్రీనింగ్, శానిటైజర్లు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చేవారి కోసం ఐసోలేషన్ వార్డులు, వెంటిలేటర్లు సిద్ధం చేసినట్లు తెలిపారు. యానాంలో ఇప్పటివరకు పాజిటివ్ కేసులు నమోదు కాకపోవడంపై సీఎం నారాయణసామి, మంత్రి మల్లాడి కృష్ణారావును అభినందించినట్లు తెలిపారు.

**పుదుచ్చేరిలో 200 దాటిన కేసులు**

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా ఇప్పటివరకు 202 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం విలేకరులకు తెలిపారు. మంగళవారం మరో 8 మందికి పాజిటివ్‌కేసులు నమోదయ్యాయని వీరంతా ఇందిరాగాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. 103 మంది డిశ్చార్జి అయ్యారన్నారు.

**బీజేపీ కార్యదర్శికి కరోనా పాజిటివ్**

పుదుచ్చేరి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి రథినవేలుకు కరోనా పాజిటివ్ రావడంతో ఆయనను సైతం ఇందిరాగాంధీ ఆసుపత్రిలో చేర్పించారు.

# మట్టి అక్రమ రవాణా

తాళ్లరేవు: కేంద్రపాలిత ప్రాంతమైన యానాంకు సమీప ఆంధ్రా ప్రాంతం నుంచి యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా సాగుతోంది. యానాం సరిహద్దులోని ఆంధ్రా ప్రాంతాల నుంచి మంగళవారం ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని ట్రాక్టర్లలో యానాం తరలిస్తున్నారు. ఒక పక్క ఆంధ్రాలో ఇళ్ల స్థలాలను చదును చేసేందుకు అధిక శాతంలో మట్టి అవసరం కానుండగా పలువురు అక్రమార్కులు మట్టిని యానాం తరలించడం విమర్శలకు తావిస్తోంది. కోవిడ్–19 ప్రభావం కారణంగా ఆంధ్రా ప్రాంతం వారిని యానాంలోకి అనుమతించేందుకు అనేక ఆంక్షలు పెడుతున్నారని, అయితే ఆంధ్రా నుంచి మట్టిని ఎలా లోపలికి అనుమతిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాళ్లరేవు మండలంలో ఇళ్ల స్థలాల చదునుకు మట్టి అవసరం కానుండగా, వేరే ప్రాంతానికి మట్టిని తరలించడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. దీనిపై మండల అధికారులు స్పందించి అక్రమ మట్టి తరలింపును తక్షణమే నిలుపుచేయాలని విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు డిమాండ్ చేశారు.



యానాంలోకి వెళ్లేందుకు స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు వద్ద వరుసగా మట్టి ట్రాక్టర్లు

**మట్టి తరలింపునకు అనుమతులు లేవు**

మట్టి అక్రమ రవాణాపై తహసీల్దార్ జి.చిన్నిబాబును 'సాక్షి' వివరణ కోరగా మట్టి తరలింపునకు సంబంధించి ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఆంధ్రా ప్రాంతం నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు చేపడతామని తహసీల్దార్ హెచ్చరించారు.

# కోడిగుడ్లు పంపిణీ

యానాం: లాక్‌డౌన్ నేపథ్యంలో మంగళవారం స్థానిక ప్రియదర్శిని మహిళామండలి ఆర్థిక సహకారంతో సమకూర్చిన కోడిగుడ్లను మెట్టకూరులోని ఆది ఆంధ్రాపేటలోని కుటుంబాలకు పంపిణీ చేశారు. మహిళామండలి అధ్యక్షురాలు జాలెం సరోజిని, కార్యదర్శి కోరుకొండ సావిత్రి, అన్నంపల్లి శశిరేఖ, సత్యనారాయణమ్మ, మార్తమ్మ, గ్రామ పెద్దలు ఇనుకపట్ల పాపారావు, పాము సత్యనారాయణ, ఎలిపే రామకృష్ణ,మోహన్ పాల్గొన్నారు.

# మహాలక్ష్మమ్మకు పూజలు

యానాం: గ్రామదేవత మహాలక్ష్మమ్మ తీర్థమహోత్సవం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. స్థానిక వెంకన్న కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న అమ్మవారి ఆలయానికి ఉదయం నుంచే భక్తులు వచ్చి భౌతికదూరాన్ని పాటిస్తూ అమ్మవారికి పూజలు నిర్వహించారు.

# ప్రయాణికుల భద్రతపై అప్రమత్తత అవసరం



ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

యానాం: కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ఆటోడ్రైవర్లు ప్రయాణికుల భద్రతపై పూర్తి అప్రమత్తతో వ్యవహరించాలని యానాం ఇన్‌చార్జి ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ అన్నారు. మంగళ వారం స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో ఆటోడ్రైవర్లకు కరోనా జాగ్రతిపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఆటోలో ఎక్కువ మంది ప్రయాణికులు ఎక్కించుకోవద్దని, శానిటైజర్, మాస్కులు ప్రయాణికులకు ఉండేలా చెప్పాలని కోరారు. రవాణాశాఖ నిబంధనలు పాటించాలని లాక్‌డౌన్ నిబంధనలకు అనుగుణంగా సమయవేళలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఐ శివగణేష్, ట్రాఫిక్ ఎస్సై ఆల్ఫాన్స్‌రాజు, బీట్ ఆఫీసర్ కోన సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్యతో పిల్లంకలో విషాదం

యానాం: మరో రెండు రోజుల్లో వివాహం జరగాల్సిన ఆ కుటుంబంలో మంగళవారం ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడడంతో విషాదం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక పట్టణ పరిధిలోని అగ్రహారం గ్రామంలో వివాహం జరగాల్సిన గృహంలో పెళ్లి కుమార్తె చిన్నాన్న చెలికోటి నాగరాజు(36) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు అతడిని ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఎస్సై రాము కేసు దర్యాప్తు చేస్తున్నారు.

17 JUN 2020

# కరోనా పట్ల తగిన జాగ్రత్తలు పాటించాలి

## సీఐ గూటం శివ గణేష్



యానాం (ఇండస్ న్యూస్) : రాష్ట్రంలో అతి వేగంగా విస్తరిస్తున్న కరోనా వైరస్ పట్ల ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని యానాం సీఐ గూటం శివ గణేష్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక ఓల్డ్ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు కరోనా వైరస్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ప్రతిరోజూ ఆటోల్లో ప్రయాణించే వారి వివరాలను రికార్డు చేయాలని, సామాజిక దూరం పాటిస్తూ, మాస్క్, శానిటైజర్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ఇతర ప్రాంతాలకు వెళ్లే ఆటో డ్రైవర్లు మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ ఆల్ ఆల్బెన్స్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా మహాలక్ష్మి అమ్మవారి తీర్థం



యానాం (ఇండస్ న్యూస్): యానాం- ద్రాక్షారామ రోడ్డులో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి తీర్థ మహోత్సవం మంగళవారం నిరాడంబరంగా నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర దేవస్థానం ఆలయ సముదాయ కమిటీ ఆధ్వర్యంలో మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు ఏటా ఘనంగా నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఏడాది కరోనా నేపథ్యంలో అమ్మవారి జాతర మహోత్సవాలును నిరాడంబరంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పరిసర ప్రాంతాల కు చెందిన భక్తులు సామాజిక దూరం పాటిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే గ్రామాల్లో తమ ఇళ్ల వద్దే నైవేద్యాలు అమ్మవారికి సమర్పించుకొని పూజలు చేసుకున్నారు. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కాపగంటి ఉమా శంకర్, పెద్దలు గీసాల మాచర రావు, గీసాల రాంబాబు తదితరులు ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.

# అద్దెలు సకాలంలో చెల్లించాలి



(యానాం-ఇండస్ న్యూస్) యానాం మున్సిపాలిటీ పరిధిలోని ఉన్న షాపులకి సంబంధించి వ్యాపారులు అద్దెలు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ గౌరీ సరోజిని పేర్కొన్నారు. యానాం ఎస్పీ చోడిశెట్టి రాధాకృష్ణ, కమిషనర్ గౌరీ సరోజిని మంగళవారం స్థానిక ఇందిరాగాంధీ మార్కెట్ ఆవరణలో గల వ్యాపారస్తులు తో మాట్లాడారు. గత కొంత కాలంగా అద్దెలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్న వ్యాపారులంతా షాపు అద్దెలు వెంటనే చెల్లించాలని సూచించారు. అద్దెలు చెల్లించకపోతే షాపులు ఖాళీ చేయవలసి వస్తుందని వివరించారు.

17 JUN 2020

PRAJA SAKTHI

17 JUN 2020

# కరోనా పట్ల మరింత అప్రమత్తం

**యానాం :** కరోనా పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలని సిఐ గూటం శివ గణేష్ అన్నారు. మంగళవారం యానాం పాతబస్టాండ్ వద్ద ఆటో డ్రైవర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆటో డ్రైవర్లు కరోనా వైరస్ పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఆల్బన్‌రాజ్, కానిస్టేబుళ్లు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

# ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**యానాం :** యానాంలోని అగ్రహారం గ్రామానికి చెందిన చిలుకోటి నాగరాజు (36) మంగళవారం సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగజాజుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మరో రెండు రోజుల్లో ఆయన సోదరుని కుమార్తె వివాహం జరగాల్సి ఉంది. దీంతో పెళ్లింట విషాద ఛాయలు అలుముకున్నాయి.

**యానాం :** ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో భౌతిక దూరం పాటిస్తూ కార్మికులు నిరసన తెలపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.దుర్గాప్రసాద్, కెవివి సత్యనారాయణ, వై.శ్రీనివాస్, కె.రమణ, ఎమ్‌డి.వల్లీ, ఎస్.సత్యనారాయణ, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.



యానాంలో నిరసన తెలుపుతున్న కార్మికులు